నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆస్మాన్‌ఘడ్ డివిజన్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం 11 కేవీ ఎస్‌బీఐ కాలనీ, సంహిత కాలేజ్, జీఎంనగర్, సలీమా ఖాతూన్, శ్రావణి ఆస్పత్రి ఫీడర్ల పరిధిలోని పరిసర ప్రాంతాలలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, కోదండరాంనగర్, ఈదీబజార్, జ్యోతిబాగ్, సోమనాథ్ టెంపుల్, భవానీనగర్ ఫీడర్ల పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, జీపీ కాలనీ, బ్యాంకు కాలనీ, భానునగర్, ధర్మవంత్ కాలేజ్ ఫీడర్ల పరిధిలోని పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, ఎస్‌బీహెచ్ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ హన్మంతరెడ్డి తెలిపారు.


వైదేహి అనాథ ఆశ్రమానికి నిత్యావసరాలను అందజేస్తున్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి, విద్యార్థులు

వైదేహి ఆశ్రమానికి నిత్యావసరాల వితరణ

చంపాపేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ గాయత్రీనగర్ చౌరస్తాలోని నాగార్జున ది నెక్స్ జెన్ పాఠశాల విద్యార్థులు సోమవారం వైదేహి అనాథ బాలికల ఆశ్రమానికి ఐదు క్వింటాళ్ల బియ్యం, 50 కేజీల కందిపప్పు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావం కలిగే విధంగా సమాజంలోని అభాగ్యులపై అవగాహన కల్పించేందుక ప్రతి ఏడాది చారిటీ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్‌రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు డి.సువర్చల, పి.అంబాదాస్, లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ రోగులకు ఉచితంగా ఆక్సిజన్ పంపిణీ చేస్తాం

● రవీంద్ర ఆక్సిజన్ ప్లాంట్ యాజమాన్యం


కుంట్లూర్ రోడ్డులోని ఆక్సిజన్ ప్లాంట్

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో ఎమర్జెన్సీలో ఉన్న రోగులకు ఉచితంగా ఆక్సిజన్ అందించనున్నట్లు కుంట్లూర్ నుంచి తట్టిఅన్నారం రోడ్డులో ఉన్న రవీంద్ర ఆక్సిజన్ ప్లాంట్ యాజమాన్యం వెల్లడించింది. సోమవారం ప్లాంట్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. అత్యవసర పరిస్థితిలో ఆక్సిజన్ కోసం నిరుపేద కుటుంబాలకు చెందిన రోగులకు ఆక్సిజన్ అందిచను న్నట్లు తెలిపారు. ఆక్సిజన్ అవసరమున్న రోగి కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డుతో పాటు డాక్టర్ రాసిన చిటీ, ఖాలీ సిలిండర్‌ను తెచ్చుకుంటే ఉచితంగా ఆక్సిజన్ నింపి ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్లాంట్ సమీప ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

సరూర్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం మొదటి సోమవారం సందర్భంగా మీర్‌పేట్‌లోని శివసాయినగర్‌లోని శ్రీగౌరీ నీలకంఠేశ్వరస్వామి సమేత లక్ష్మీగణపతి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు మహిళా భక్తులు గౌరీ మాతకు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీగాయత్రీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ మాసం ప్రతి రోజూ కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు.



వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

హయత్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కేరళలో వరద బాధితుల సహాయార్థం సోమవారం హయత్‌నగర్ మండల సీపీఐ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. హయత్‌నగర్ లెక్చరర్స్ కాలనీ నుంచి భాగ్యలత కాలనీ వరకు వ్యాపారుల వద్ద విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా కేరళ రాష్ట్రంలో ప్రకృతి బీభత్సంతో అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. నిరాశ్రయులయిన వారి కోసం సీపీఐ ఆపన్న హస్తం అందించడానికి కృషి చేస్తుందన్నారు. కేరళలలో జరిగిన ప్రకృతి విలయతాండవాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి శేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సక్రు నాయక్, శ్రీదేవి, సరిత, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్యూషన్‌కెళ్లిన విద్యార్థి అదృశ్యం


మహీధర్‌రెడ్డి



మలక్‌పేట్ రైల్వే స్టేషన్‌లో టికెట్ తీసుకుంటున్న బాలుడు

సరూర్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్‌లో ఓ విద్యార్థి అదృశ్యం కలకలం సృష్టించింది. మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ కీసరి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూల్‌కు చెందిన మధుసూదన్‌రెడ్డి, కవిత దంపతులు తమ ఇద్దరు కుమారులతో కలిసి నగరానికి వచ్చి జిల్లెలగూడలోని దాసరినారాయణ కాలనీలో నివసిస్తున్నారు. దంపతులిద్దరు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. మీర్‌పేట్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో పెద్ద కొడుకు తొమ్మిదో తరగతి, చిన్న కొడుకు ఎనిమిదో తరగతి చదువుతున్నారు. ఆదివారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో సర్వోదయానగర్ కాలనీలో ట్యూషన్‌కని ఇద్దరూ కలిసి వెళ్లారు. ఇంటి నుంచి బయటకు రాగానే పెద్దబ్బాయి ఓ ద్విచక్ర వాహనదారుడిని లిఫ్ట్ అడిగి వెళ్లగా, చిన్నోడు (మహీధర్‌రెడ్డి-13 సంవత్సరాలు) ఎక్కకుండా అక్కడే ఉన్నాడు. ఆ తర్వాత మరో ద్విచక్ర వాహనదారుడిని లిఫ్ట్ అడిగి ట్యూషన్‌కు వెళ్లకుండా మీర్‌పేట్ చౌరస్తాలోని బస్టాప్‌లో దిగాడు. అక్కడ ఉమెన్స్ కాలేజీకి వెళ్లే బస్సు ఎక్కి, మలక్‌పేట్ రైల్వే స్టేషన్ దగ్గర బస్టాపులో దిగి, రైల్వే స్టేషన్‌లోకి వెళ్లి కౌంటర్‌లో టికెట్ తీసుకున్నాడు. సీసీ టీవీ ఫుటేజీల ద్వారా ఇది నిర్ధారణ అయింది. ఇక అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడన్నది తేలాల్సి ఉంది. నాలుగు బృందాలతో గాలింపు ముమ్మరం చేశామని, బహుశా వారి సొంతూరైన కర్నూల్‌కు వెళ్లి ఉంటాడని ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

ఇంట్లో నుంచి రెండు వేల నగదు కూడా తీసుకుని వెళ్లినట్టు కుటుంబ సభ్యులు తెలిపారని, ప్లాన్ ప్రకారమే బాలుడు కర్నూల్‌కు వెళ్లాలని నిర్ణయించుకుని ఉంటాడని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశీరెడ్డి మీర్‌పేట్ పీఎస్‌కు వచ్చి వివరాలు తెలుసుకున్నారు. మీర్‌పేట్ బస్టాప్‌లోని సీసీ టీవీ ఫుటేజీలను ఆయన పరిశీలించారు. బాలుడి ఆచూకీ తొందరగా కనుక్కోవాలని ఆయన మీర్‌పేట్ పోలీసులకు సూచించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న ఓ యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రం దానావత్ జిల్లాలోని తిలాయా గ్రామానికి చెందిన అశోక్‌దాస్, హనీస్‌దాస్(21) నాలుగు నెల క్రితం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొత్తగూడెం గ్రామానికి వలసవచ్చారు. స్థానికంగా ఉన్న ఆర్‌ఆర్ పాత ఇనుప సామాన్ల దుఖానంలో లేబర్‌గా పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో హనీస్‌దాస్ కొత్తగూడెం చౌరస్తాకు నడుచుకుంటూ వెళ్లాడు. విజయవాడ జాతీయ రహదారిపై పనులు జరుగుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గ్రీన్‌హిల్స్‌కాలనీలో జీవీపీ పాయింట్ వద్ద యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందరెడ్డి, కాలనీ ప్రతినిధులు, జీహెచ్ఎంసీ సిబ్బంది


సరూర్‌నగర్‌లో జీవీపీ పాయింట్ వద్ద క్యారమ్స్ ఆడుతున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్, కాలనీ ప్రతినిధులు, జీహెచ్ఎంసీ సిబ్బంది


లింగోజిగూడ తపోవన్‌కాలనీలో కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, ఉప కమిషనర్ జకియా సుల్తానా తదితరులు

వాడవాడలా స్వచ్ఛదనం-పచ్చదనం

● మట్టికుప్పలు, చెత్తా చెదారం తొలగింపు



మీర్‌పేట్‌లో నిర్వహించిన ర్యాలీలో మేయర్ దుర్గ, కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు



బడంగ్‌పేట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మేయర్ పారిజాతారెడ్డి, కమిషనర్ రఘు తదితరులు

హయత్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ముఖ్య అతిథిగా రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. మునిసిపాలిటీ వైస్ చైర్ పర్సన్ హరిత ధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిలర్‌లతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ మున్సిపాలిటీ కార్యాలయం నుంచి తుర్కయంజాల్ మాసబ్ చెరువు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం అవుతామన్నారు.

లింగోజిగూడలో..

ఎల్‌బీనగర్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం లింగోజిగూడ డివిజన్‌లోని తపోవన్‌కాలనీలో జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. సరూర్‌నగర్ చెరువు వెనకవైపు ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించారు.

సరూర్‌నగర్, ఆర్‌కేపురంలో..

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో జీవీపీ పాయింట్ల వద్ద పారిశుధ్య పనులు చేసి ముగ్గులు వేసి మొక్కలు నాటి కాలనీ ప్రతినిధులతో కలిసి క్యారమ్ బోర్డు గేమ్స్ ఆడారు.

కొత్తపేటలో..

కొత్త పేట: పారిశుధ్యం పచ్చదనంపై ప్రజలందరూ దృష్టి పెట్టాలని ఎల్‌బీగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. సోమవారం మారుతీనగర్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు.

సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్‌లలో..

సైదాబాద్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాని సైదాబాద్‌లో జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ జయంత్, ఐఎస్‌సదన్ డివిజన్‌లో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, సర్కిల్-7 డిప్యూటీ కమిషనర్ సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

చంపాపేటలో..

చంపాపేట: చంపాపేట డివిజన్‌లోని గాంధీబొమ్మ ప్రధాన రహదారిలో సోమవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి హాజరై జీహెచ్ఎంసీ ఎల్‌బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియాసుల్తానాతో కలిసి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.

హస్తినాపురం డివిజన్‌లో..

హస్తినాపురం డివిజన్‌లోని భూపేష్‌గుప్తానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సుజాతనాయక్ హాజరై డీసీ జాకియాసుల్తానాతో కలిసి రహదారి పక్కన వ్యర్థాలను తొలగించి మొక్కలు నాటారు.

బడంగ్‌పేట్‌లో ర్యాలీ..

సరూర్‌నగర్: 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగంగా సోమవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు కలిసి స్వచ్ఛర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ భవనం వద్ద మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ర్యాలీని ప్రారంభించి పాత గ్రామ పంచాయతీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

మీర్‌పేట్‌లో...

మీర్‌పేట్ కార్పొరేషన్‌లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీని మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ ప్రారంభించారు. మునిసిపల్ కార్యాలయం నుంచి జిల్లెలగూడ అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటి నీరు పోశారు.

అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట్‌లలో..

అబ్దుల్లాపూర్‌మెట్: స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి మొక్కలను నాటారు.

బీఎన్‌రెడ్డినగర్‌లో..

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సచివాలయ నగర్‌లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కాలనీల్లో మొక్కలు నాటి వ్యర్థాలను తొలగించారు.

మన్సూరాబాద్‌లో..

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మన్సూరాబాద్ డివిజన్‌లోని వినాయకనగర్ కాలనీ, ఆయిల్‌మిల్ ఎదురుగా ఉన్న చెత్త వ్యర్థాల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు.


తుర్కయంజాల్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి


అనాజ్‌పూర్‌లో మొక్క నాటుతున్న తహసీల్దార్ రవీందర్‌దత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి


చంపాపేటలో మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వంగా మధుసూధన్‌రెడ్డి


మారుతీనగర్‌లో పాల్గొన్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ దయానంద్


హస్తినాపురం భూపేష్‌గుప్తానగర్ కాలనీలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సుజాతనాయక్


బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ముగ్గులు వేయించిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి, డీసీ యాదయ్య


స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి


ఐఎస్ సదన్‌డివిజన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనంలో కార్పొరేటర్ శ్వేతారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సురేందర్


ఎస్‌బీహెచ్ కాలనీలో జోనల్ కమిషనర్ వెంకన్న, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

వనస్థలిపురం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమనీ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి, క్షీరాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం చారిత్రాత్మకం అన్నారు. కార్యక్రమంలో తూర్పాటి చిరంజీవి, అడాల రమేష్, మల్లెపాక యాదగిరి, మహేష్, స్వామి, ప్రభాకర్, బాలాజీ పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మాదిగల జీవితాల్లో కొత్త వెలుగులు: ఇంద్రసేన

సరూర్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపడంతో మాదిగల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్‌గుల్ 8వ డివిజన్ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఆదివారం రాత్రి నాదర్‌గుల్‌లోని అంబేడ్కర్‌నగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి, మంద కృష్ణ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు పార్టీల నేతలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

షీటీమ్స్ అదుపులో 305 మంది పోకిరీలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బోనాల జాతరలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 305 మంది పోకిరీలను షీటీమ్స్ అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డవారిలో 16 మంది మైనర్లు ఉన్నారు. పట్టుబడిన వారిలో 173 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మరో ఐదుగురిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 3 రోజుల జైలు శిక్ష, రూ.1050 జరిమానా విధించారు. మిగతా వారిని కూడా త్వరలోనే కోర్టులో హాజరుపరుచుతామని షీటీమ్స్ అధికారులు తెలిపారు. అంతేకాకుండా జూలైలో వచ్చిన 115 ఫిర్యాదులపై స్పందించిన షీటీమ్స్ పోలీసులు విచారణ ప్రారంభించారు. పెళ్లి పేరుతో లైంగికదాడి, మోసం, లైంగికదాడి వంటి నేరాల్లో 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అందులో 4 పోక్సో కేసులు కూడా ఉన్నాయి. మరో 22 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామని వివరించారు.

రైలులో ప్రయాణికురాలి బ్యాగ్ చోరీ

బర్కత్‌పుర, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణికురాలి బ్యాగ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌లో నివసిస్తున్న డీఎస్ సుశీల(68)అగ్రికల్చర్ విభాగంలో పనిచేసి రిటైర్ అయ్యారు. పనిమీద మైసూర్ వెళ్లారు. హైదరాబాద్ రావడానికి మైసూర్‌లో మైసూర్-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. కర్నూలు వద్ద ఆమె హ్యాండ్ బ్యాగ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అందులో 15 గ్రాముల బంగారు నల్లపూసల తాడు. రూ.30,800, సెల్‌ఫోన్ ఉంది. బాధితురాలు సోమవారం కాచిగూడ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తర్వాత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేశామని సీఐ తెలిపారు.

అదృశ్యమై మూడునెలలైనా లభించని ఆచూకీ

చిక్కడపల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అదృశ్యమై మూడు నెలలైనా ఆచూకీ లభించలేదు. అచ్చయ్యనగర్‌కు చెందిన జైని ప్రకాష్(58) ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేస్తుంటాడు.పనిలో భాగంగా అప్పుడప్పుడు వేరే ప్రాంతాలకు వెళ్లి వస్తుంటాడు. ఈ ఏడాది ఏప్రిల్ 26న పనిమీద ఆదిలాబాద్ వెళ్లాడు. 29న బెంగళూరు వెళ్తున్నాని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాప్ వస్తోంది. ప్రకాష్ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు చిక్కడపల్లి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ(ఎంఎల్) నాయకులు

భూదాన్ లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించాలి

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 235, 236లోని భూదాన్ భూముల్లో 2014 భూదాన్ యజ్ఞ బోర్డు ఆమోదించిన లబ్ధిదారులకు పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం, కార్యవర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ లబ్ధిదారులతో కలిసి సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్‌దత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సదరు సర్వే నంబర్‌లోని భూదాన్ యజ్ఞ బోర్డు 650 మంది ఇళ్లు లేని పేదలకు 100 గజాల చొప్పున అందజేసినట్లు తెలిపారు. లబ్ధిదారులందరికీ డీ ఫాం పట్టాలు అందజేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. అదే విధంగా తారామతిపేట గ్రామంలోని పేదలకు కూడా ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ముద్దగౌని రాజ్యలక్ష్మి, ప్రదీప్, రామ్‌కుమార్, కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట్‌గాంధీ

వనస్థలిపురం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర గ్రామీణ అభివృద్ధి సమాచార శాఖ సహాయ మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పెమ్మసాని చంద్రశేఖర్ రావును తెలంగాణ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వై.వెంకట్‌గాంధీ సోమవారం మార్యదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకట్‌గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణాభివృద్ధి తమ వంతు కృషి చేయాలన్నారు. తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక చొరవతీసుకోవాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.

బాటసింగారంలో అక్రమ రిజిస్ట్రేషన్లపై ఫిర్యాదు

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం పరిధిలోని పలు సర్వే నంబర్లలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లపై బీజేపీ మండల అధ్యక్షుడు బండిగారి విష్ణుగౌడ్ సోమవారం రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. బాటసింగారం పరిధిలోని సర్వే నంబర్ 76, 84, 86, 90, 92, 93, 94, 95, 96లలోని లేఅవుట్‌లోని ఓపెన్ స్థలాలు, పార్కు, ప్రజా అవసరాల కోసం వదిలేసిన స్థలం, నాలా స్థలాలకు మూడు రోజుల క్రితం బదిలీ అయిన అబ్దుల్లాపూర్‌మెట్ సబ్ రిజిస్ట్రార్ అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు ఆరోపించారు. అదే విధంగా లేఅవుట్ పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా మార్చిన వాటికి కూడా రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు తెలిపారు. సర్వే నంబర్లు, ప్లాట్ల నంబర్లు మార్చి నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో విచారణ చేసి అక్రమార్కులకు సహకరించి అవినీతికి పాల్పడిన సబ్ రిజిస్ట్రార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న చైర్మన్ భరత్‌కుమార్

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన రైతు కరిమెల జంగయ్య గత ఏడాది సెప్టెంబర్ నెలలో మృతి చెందాడు. అయితే మృతి చెందిన రైతు కుటుంబానికి బాటసింగారం రైతుసేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, నాయకులు నార్లకొండ జంగయ్యయాదవ్, కోట వెంకట్‌రెడ్డి, ఇన్‌చార్జి మేనేజర్ రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పనులను ప్రారంభించిన కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

కమ్యూనిటీహాల్ ప్రహరీ పనులు ప్రారంభం

చాదర్‌ఘాట్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ముసారాంబాగ్ డివిజన్‌లోని కృష్ణ తులసినగర్ కమ్యూనిటీహాల్ ప్రహరీ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు రూ.20 లక్షలతో కమ్యూనిటీహాల్‌కు ప్రహరీ నిర్మించడంతోపాటు పక్కన గ్రౌండ్‌లో కాలనీవాసులు వాకింగ్ చేసుకోడానికి వీలుగా వాకింగ్ ట్రాక్ నిర్మించనున్నట్లు వివరించారు. నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు యాదగిరి సురేందర్ ,నాయకులు కొంగర ప్రవీణ్, జయరాజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.